నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల వనపర్తి

గురువారం 20 జూలై 2023 | THURSDAY, JULY 20, 2023 | JOGULAMBA GADWAL WANAPARTHY | పేజీలు PAGES : 12




మరికల్ రైతువేదిక వద్ద అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

మూడు గంటల కరెంట్ ఇస్తానంటున్న కాంగ్రెస్ కావాలా..? నిరంతరం ఉచిత విద్యుత్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో.. రైతులు తేల్చుకోవాలని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లాలోని మరికల్, ధన్వాడ రైతువేదికల వద్ద కర్షకులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దయ్యాలు తిరిగే టైంలో కాంగ్రెస్ సర్కార్ కరెంట్ ఇచ్చి రైతుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్నదని మండిపడ్డారు. గంట సమయంలో ఎక్కడైనా ఎకరా పంటకు నీరందుతుందా అని ప్రశ్నించారు. మూడు గంటల కరెంట్ చాలని మాట్లాడుతున్న రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టును రూ.32 కోట్లతో మరమ్మతు చేయించామన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చేందుకు రూ.12 వేల కోట్లను ఖర్చు చేశామన్నారు. కేంద్రం కొర్రీలు పెట్టడం వల్లే రుణమాఫీ ఆలస్యమవుతుందన్నారు. రైతన్నల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

- నారాయణపేట, జూలై 19

5

# ఏ ప్రభుత్వం కావాలో తేల్చుకోవాలి

- కాంగ్రెస్ హయాంలో దయ్యాలు తిరిగే టైంలో కరెంట్
- బీఆర్ఎస్ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్
- రేవంత్‌రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- ధన్వాడ, మరికల్ రైతువేదికల్లో అవగాహన సదస్సు



వనపర్తి మాతా, శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చిన గర్భిణులు

# న్యూట్రిషన్ కిట్ సూపర్ హిట్



వనపర్తిలో న్యూట్రిషన్ కిట్‌తో వెళ్తున్న గర్భిణి

సెంటర్ స్ప్రెడ్‌లో..

- గర్భిణుల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా
- ప్రసవం జరిగే వరకు రెండు సార్లు అందజేత
- పౌష్టికాహారం పంపిణీకి పెరిగిన ఆదరణ
- ఎప్పటికప్పుడు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు
- ఉమ్మడి జిల్లాలో 26,094 మందికి పంపిణీ

ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసింది. ఇందులో భాగంగా దవాఖానల్లో కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందిస్తున్నది. అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులో ఉంచడంతోపాటు ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మాతా, శిశు మరణాలను తగ్గించడంపై దృష్టి సారించింది. గర్భం దాల్చిన నాటి నుంచి మహిళలకు సరైన పౌష్టికాహారం అందక పుట్టిన బిడ్డలు అనారోగ్యం బారిన పడడం, కొందరు గర్భంలోనే చనిపోతుంటారు. ఇలాంటి ఘటనలు జరగకుండా పోషకాహారం ఉన్న న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్నది. ఒక్కో గర్భిణి కాన్పు వరకు రెండు సార్లు అందజేయనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 1302 మందికి, నాగర్‌కర్నూల్‌లో 10288, జోగులాంబ గద్వాలలో 12,591, వనపర్తిలో 1,200, నారాయణపేటలో 713.. మొత్తం 26,094 మందికి కిట్లను వైద్య, ఆరోగ్య శాఖాధికారులు పంపిణీ చేశారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని పథకాన్ని అమలు చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు వెల్లువెత్తుతున్నాయి.

- వనపర్తి, జూలై 19

### ఉమ్మడి జిల్లాలో న్యూట్రిషన్ కిట్ల వివరాలు..

| జిల్లా | కిట్లు |
|---|---|
| మహబూబ్‌నగర్ | 1,302 |
| నాగర్‌కర్నూల్ | 10,288 |
| జోగులాంబ గద్వాల | 12,591 |
| వనపర్తి | 1,200 |
| నారాయణపేట | 713 |
| మొత్తం | 26,094 |

8



మహబూబ్‌నగర్ పట్టణంలో వర్షంలో ప్రయాణిస్తున్న వాహనదారులు

# పాలమూరులో ముసురుకుంది

- మూడురోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 20.2 మి.మీ. వర్షపాతం
- కల్వకుర్తిలో అత్యధికంగా 4.2 మిల్లీమీటర్లు..
- ఆత్మకూరులో అత్యల్పంగా 4.8 మి.మీ..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా ఏకధాటిగా ముసురు వర్షం కురుస్తున్నది. దీంతో ప్రజలు గొడుగులు, రెయిన్‌కోట్ల సాయంతో బయటకు వస్తున్నారు.

# నులి పేద్దాం



- కలుషిత ఆహారంతో చిన్నారుల్లో నులిపురుగుల వ్యాప్తి
- ఏటా రెండుసార్లు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
- నేడు నులిపురుగుల నిర్మూలన దినోత్సవం
- ఉమ్మడి జిల్లాలో 0-19 ఏండ్లలోపు 9,74,228 మంది బాలబాలికలు

సెంటర్ స్ప్రెడ్‌లో..